


# కరపత్రం

SINCE 2014

మంగళవారం డిసెంబర్ 16 2025 | సంపుటి : 2 | సంచిక : 72 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## రవీంద్ర భారతి ప్రాంగణంలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

**హైదరాబాద్:**
రవీంద్రభారతి ప్రాంగణంలో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్‌బాబు, భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. 7.2 అడుగుల బాలు కాంస్య విగ్రహాన్ని తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించారు. విగ్రహావిష్కరణలో భాగంగా రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలసుబ్రహ్మణ్యంకు ఇష్టమైన 20 పాటలతో ఇవాళ సాయంత్రం 50 మందితో సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నాం: వెంకయ్యనాయుడు

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్నేహశీలి, మృదుస్వభావి అని, ఇవాళ పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వివిధ రంగాల్లో ప్రతిభ చూపించారని చెప్పారు. “ తెలుగు పాటకు ఘంటసాల, ఎస్పీ బాలు పట్టం కట్టారు. సినీ చరిత్రలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరు చిరస్థాయిగా ఉంటుంది. ఎస్పీ గళం.. సంగీత దర్శకుడు ఏది కోరుకుంటుందో అది ఇచ్చే అక్షయపాత్ర. గళంలో వైవిధ్యం చూపడం ఎస్పీ బాలు ప్రత్యేకత. ఆయన తెలుగు ఉచ్ఛారణ వింటుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ఆయన హాస్యం, సమయస్ఫూర్తి అందర్నీ అలరించేది. 'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా వందలమంది గాయకులను పరిచయం చేశారు” అని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు.

### ఘంటసాల తర్వాత బాలు: బండారు దత్తాత్రేయ

“బాల సుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటు మన తెలుగు ప్రజలందరికీ గౌరవం అని భావిస్తున్నా. ఎస్పీబీ గాయకుడే కాదు సంగీత దర్శకుడు, నటుడు. పలు భాషల్లో 40 వేలకుపైగా పాటలు పాడారు. ఘంటసాల తర్వాత అంతటి పేరు తెచ్చుకున్నారు. 'శంకరాభరణం'లో ఆయన పాటిన 'శంకరా' పాట నా మనసుకు హత్తుకుంది. 'పుణ్యభూమి నా దేశం' దేశభక్తిని చాటింది. 'అదిగో అల్లదిగో శ్రీహరివాసము' గీతం వింటే సాక్షాత్తూ వేంకటేశ్వరుడిని చూసినట్లే ఉంటుంది. టీవీ కార్యక్రమం 'పాడుతా తీయగా' ద్వారా ఎంతోమంది గాయనీగాయకులను పరిచయం చేశారు” అని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రశంసించారు.



## స్టార్స్ ప్రాజెక్ట్ కింద రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం

- రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ప్రధాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15**
సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరుకు ఆమోదం తెలిపాలని, పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాతిపదికన రాష్ట్రంలో 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని నారా లోకేష్ కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన పఠన, గణన నైపుణ్యాలు సాధించేందుకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్ రెస్పాన్స్ సిస్టమ్ ను ప్రవేశపెట్టామని కేంద్రమంత్రితో లోకేష్ వెల్లడించారు. చిన్న వయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేసేందుకు రాజ్యాంగ దినోత్సవం నాడు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించామని చెప్పారు. బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చామని.. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా నిర్వహించే సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ను కడపలో ప్రారంభించామని మంత్రి వివరించారు. విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు.

మిగతాద్ది 2 లో



## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తా: కవిత

**హైదరాబాద్:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఆస్క్ కవిత పేరుతో ఎక్స్ వేదికగా నెటిజన్లతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానమిచ్చారు. పలు సామాజిక అంశాలపై పలువురు ప్రశ్నించగా.. వాటికి ఆమె సమాధానాలు చెప్పారు.


2లో..



## తవ్వకాల్లో బయటపడ్డ అమ్మవారి విగ్రహం

### ప్రత్యేక పూజలకు భారీగా జనం తరలిరాక

**మంచిర్యాల,డిసెంబర్ 15 :**
మంచిర్యాల జిల్లాలో తవ్వకాల్లో అమ్మవారి విగ్రహం బయటపడింది. గోదావరి పరిక్రమ యాత్రలో భాగంగా నేలమాలిగ గ్రామానికి వచ్చిన స్వామీజీలు చెప్పిన మాట మేరకు సోమవారం తవ్వకాలు జరపడంతో దుర్గాదేవి విగ్రహం కనిపించింది.




## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

- 17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

**హైదరాబాద్,డిసెంబర్ 15 :**
రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు.

మిగతాద్ది 2 లో

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

- పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం
- కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క



**హైదరాబాద్,డిసెంబర్15 :**
మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్,

మిగతాది 2లో

## '42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి'



**ఢిల్లీ:**
తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని బీసీ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.



2లో

## టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

- » నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి
- » ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్

**హైదరాబాద్,డిసెంబర్ 15 :**




## బిజెపి వర్కింగ్ ప్రసిడెంట్ నితిన్ నబిన్

### పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :**
బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

## పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

- » బీఆర్ఎస్ రెండోవిడతలోనూ అద్భుత ఫలితం
- » కాంగ్రెస్ మోసాలతో ప్రజలు విసుగెత్తారు
- » రేవంత్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టం
- » పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన కెటిఆర్



**హైదరాబాద్,డిసెంబరు15 :**
రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని ప్లలె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని అన్నారు.

2 లో



2లో..

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్:**
జీహెచ్ఎంసీలోని డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ వినయ్‌కుమార్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



02

## కేపీహెచ్‌బీ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడి

## పంచాయితీ ఎన్నికలతో

# కాంగ్రెస్ పతనం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పెద్దలు ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు. కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుంభకోణాలపై అనునిత్యం బీఆర్ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుండెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమాజానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి విడిపించే ఈ పోరాటాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం అన్నారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుంది' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు.రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్ట్రక్చరల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, 60శాతం , ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స్ 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం శాతం పూర్తయ్యాయని చెప్పారు. 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను

సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,ఆఇఅ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## తవ్వకాల్లో బయటపడ్డ అమ్మవారి విగ్రహం

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించిన ఈ తవ్వకాలను చూసేందుకు జనాలు భారీగా తరలివచ్చారు. తవ్వకాలు జరుపుతున్న సమయంలో కొంతమంది భక్తులు పూనకాలతో ఊగిపోయారు. గోదావరి పరిక్రమ యాత్రలో భాగంగా ఈ నెల 12వ తేదీన మంచిర్యాల జిల్లాకు అయోధ్యలోని శ్రీరామమందిరంలోని పూజారితో పాటు వారణాసి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పీఠాధిపతులు, పలువురు స్వాములు వచ్చారు. ఈ సందర్భంగా ముల్కల మండలం నేలమాలిగలోని గోదావరి తీరంలో పుష్కరఘాట్‌కు వెళ్లే మార్గంలోని ఓ ప్రదేశాన్ని చూపించి, అక్కడ ఏదో తెలియని శక్తి ఉందని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోలు ఇటీవల సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో స్థల యజమాని అనుమతి తీసుకున్న స్థానికులు, ఇవాళ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తవ్వకాలు జరిపారు. ఈ తవ్వకాల్లో సింహంపై కూర్చున్న దుర్గామాత విగ్రహం బయటపడింది. ఈ విషయం తెలిసి మంచిర్యాల పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి, అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీ చెప్పినట్లుగా అక్కడ దుర్గామాత విగ్రహం బయటపడటంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది తమ గ్రామం చేసుకున్న అదృష్టమని చెబుతున్నారు.

## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్

మొదటి పేజీ తరువాయి

బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం లభించింది. అమిత్ షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్

మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్టానం నితిన్‌ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నితిన్ నబిన్?ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

## కేపీహెచ్‌బీ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడి

మొదటి పేజీ తరువాయి

రైలులో పరిచయమైన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలిక తన స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఆ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆమెకు మాయమాటలు చెప్పి.. ఫోన్ నెంబర్ తీసుకున్న నిందితుడు తరచూ మాట్లాడుతూ లోబరుచుకున్నాడు. ఆ బాలికను కలిసేందుకు కేపీహెచ్‌బీ కాలనీకి వచ్చి.. పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. కొద్ది రోజుల క్రితం ఆమె తన పిన్ని ఇంటికి వెళ్లి.. అక్కడ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. ఈ క్రమంలో ఇంట్లోవాళ్లు ప్రశ్నించగా.. అసలు విషయం బయటపడింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న అక్కడి పోలీసులు దర్యాప్తు నిమిత్తం కేసును కేపీహెచ్‌బీ పోలీసులకు బదిలీ చేశారు.

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

## స్టార్స్ ప్రాజెక్ట్ కింద

# రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాల(ఏఔ÷ఎ) మంజూరుతో పాటు, రాష్ట్రానికి ఇటీవల కాలంలో కేంద్రం కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాల(ఐ÷ఎ) ఏర్పాటు, కార్యాచరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గుంటూరు జిల్లా చినకాకానిలో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్ ను ప్రారంభించాలని కేంద్ర ధర్మేంద్ర ప్రధాన్ ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

మొదటి పేజీ తరువాయి

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును

తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.

## '42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి'

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు టీపీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ' బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. కోర్టు గడువు వల్ల పంచాయతీ ఎన్నికలకు వెళ్లాం. బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం పోరాడుతున్నాం' అని తెలిపారు.

ఈ మేరకు సోమవారం(డిసెంబర్ 15వ తేదీ) ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బీసీ సంఘాల జేఏసీ ధర్నా నిర్వహించింది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్లు 42%కు పెంపు చట్టానికి ఆమోదం కోరుతూ ఆందోళన చేపట్టింది జేఏసీ. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేసింది.

సామాజిక రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా ఉన్న 50 శాతం పరిమితి ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ధర్నాలో మహేష్‌గౌడ్‌తో పాటు వి. హనుమంతరావు, విల్సన్ ఎంపీ (డిఎంకే), కే. నారాయణ (సిపిఐ), వి. శ్రీనివాస్ గౌడ్, వద్దిరాజు రవిచంద్ర ఎంపీ, మల్లు రవి ఎంపీ, అనిల్ కుమార్ యాదవ్‌లు హాజరయ్యారు.

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్

మొదటి పేజీ తరువాయి

ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. అనంతరం పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

## ఎం.పి.హెచ్.డబ్ల్యు పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు

## విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిల పంపిణీ

అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎం.పి.హెచ్.డబ్ల్యు పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిలు పంచి అభినందించారు. రాష్ట్రస్థాయిలో 2, 4, 5, 7, 8, 10 ర్యాంకులు.. జిల్లా స్థాయిలో మొదటి 15 ర్యాంకులు సాధించారు. గత మూడేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవడానికి విద్యార్థినులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతను కలెక్టర్ ప్రశంసించారు. పేద విద్యార్థినులు, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మహిళా ప్రాంగణంలో చదువుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, అందుకు అనుగుణంగా శ్రమిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, దీనికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు.

## బిజెపి నుంచి కూతురు సర్పంచ్ బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్

రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలకడంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమార్తె గెలుపొందడం విశేషం.

## సర్పంచ్‌గా 140 ఓట్లతో గెలుపు వార్డు మెంబర్‌గా ఏకగ్రీవం

### - ఉప్పుమడుగులో కొత్తకొంత రోజా రికార్డు

రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్‌గా, వార్డు మెంబర్‌గా ఓ మహిళ విజయం సాధించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగు సర్పంచ్‌గా, ఆరో వార్డు సభ్యురాలిగా కొత్తకొండ రోజా నవీన్ పోటీచేశారు. ఆరో వార్డుకు నామినేషన్లు రాకపోవడంతో రోజా ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆమె ఏకగ్రీవమయ్యారు. మరోవైపు ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో రోజా సర్పంచ్‌గానూ గెలుపొందారు. తన సమీప అభ్యర్థిపై 140 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. దీంతో అటు వార్డు మెంబర్‌గా, ఇటు సర్పంచిగా ఎన్నికై డబుల్ విక్టరీ సొంతం చేసుకున్నారు. అయితే ఆమె వార్డు మెంబర్ పదవికి రాజీనామా చేయనున్నారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్తా, మామలతో కోడళ్లు సవాల్ విసిరి విజయం సాధించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరామ్‌నగర్ సర్పంచ్ స్థానం బీసీ జనరల్‌కు రిజర్వు అయింది. సర్పంచ్ స్థానానికి ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు, కోడలు నామినేషన్ వేయగా, కొడుకు తాళ్లపెల్లి శ్రీరామ్‌గౌడ్ విత్‌డ్రా చేసుకున్నారు. కోడలు తాళ్లపెల్లి రాధిక మాత్రం ఉపసంహరించుకోలేదు. బరిలో మామ తాళ్లపల్లి సత్యనారాయణగౌడ్, కోడలు రాధిక నిలిచారు. ఆదివారం ఎన్నికల్లో మామపై రాధిక 14 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గన్‌శ్యాందాస్‌నగర్ గ్రామ సర్పంచ్ స్థానానికి అత్తాకోడళ్లు పోటీపడ్డారు. అత్త సూర నర్సమ్మపై కోడలు సూర రమ 18 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. గ్రామంలో మొత్తం 1906 ఓట్లు పోలవగా, సూర రమకు 874, సూర నర్సమ్మకు 856 ఓట్లు పోలయ్యాయి.

## వార్డు మెంబర్‌గా గెలుపు.. గుండెపోటుతో అర్ధరాత్ర మృతి

నాగర్ కర్నూల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన ఓ వ్యక్తి హఠాత్తుగా మృత్యువాత పడటం స్థానికంగా విషాదం నింపింది. ఈ విషాదకర సంఘటన బిజినపల్లి మండలం వెంకటాపూర్‌లో గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రెండో విడుత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన జుర్రు మహేష్ యాదవ్ (34) వార్డు మెంబర్ గా పోటీ చేసి ఆదివారం విజయం సాధించాడు. అయితూ అనూహ్యంగా అర్థరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య లావణ్య తో పాటు ఇద్దరు సంతానం ఉన్నారు. మహేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తిరుమలలో చైర్మన్ ఆకస్మిక తనిఖీలు సౌకర్యాలపై భక్తులతో ఆరా

తిరుమలలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో చైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా అంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

## స్థానికంలో కాంగ్రెస్‌నే గెలిపించండి పలు ప్రాంతాల్లో మంత్రి వివేక్ ప్రచారం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. డిసెంబర్ 17న జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జైపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి వివేక్ క్యాంపెయినింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తోన్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అని అన్నారు. 10 ఏండ్లుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇచ్చామని చెప్పారు. జైపూర్ పవర్ ఎ÷-లాంట్?లో కొత్తగా 800 మెగా వాట్ల పవర్ ఎ÷-లాంట్?ను నిర్మించనున్నారని.. అందులో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చెన్నూర్లో ఏటీసీ సెంటర్?ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిందన్నారు. ప్రతీ ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలిపారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్ - బెదిరింపుల వైపు బీఆర్ఎస్ : వొడితల ప్రణవ్ ఘాటు వ్యాఖ్యలు

**కరపత్రం ప్రతినిధి**
**హుజురాబాద్ డిసెంబర్ 15**
**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి పూర్తి భరోసా**
**కార్యకర్తలకు అండగా నేనున్నా.. బెదిరింపులకు భయపడేది లేదు**

హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హుజురాబాద్, వీణవంక, ఇల్లందుకుంట, జమ్మికుంట మండలాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ నెల 17వ తేదీన జరగనున్న మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే



గ్రామాల అభివృద్ధికి మరింత బలంగా తోడ్పడతామని హామీ ఇచ్చారు.

### గ్రామాల్లో ఘన స్వాగతం

సోమవారం హుజురాబాద్ మండలంలోని మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డిపేట, జూపాక, జమ్మికుంట మండలంలోని మడిపల్లి, వీణవంక మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువకులు,



గ్రామస్థులు బాణాసంచా పేలుళ్లు, డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికారు.

### బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, "పదేళ్లు అధికారంలో ఉండి గ్రామాల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ, ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం" అని తీవ్రంగా విమర్శించారు.

బెదిరింపు రాజకీయాలు చేయడం తప్ప కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు.

### 'ఈ ప్రాంతం కాదని వెళ్లిపోయిన వ్యక్తికి ఓటేద్దామా?'

ఒక్కసారి ఓడిపోయిన వెంటనే ఈ ప్రాంతాన్ని వదిలి పక్క ప్రాంతానికి వెళ్లిన నాయకుడు మనకు అవసరమా అని ప్రశ్నించారు.

"రెండు సంవత్సరాల్లో తట్టెడు మట్టి కూడా తీయని కౌశిక్ రెడ్డి, రాబోయే మూడు సంవత్సరాల్లో ఏం చేస్తాడు?" అని విమర్శించారు.

అలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఉపయోగం ఏముంటుందని ప్రశ్నించారు.

### కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ కార్యకర్తలపై ఎలాంటి బెదిరింపులకు పాల్పడినా చూస్తూ ఊరుకోబోమని, "కార్యకర్తలకు అండగా నేనున్నా" అని స్పష్టం చేశారు.

గ్రామాలకు నిజమైన సేవ చేసే నాయకులను ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

### ఓటింగ్‌కు పిలుపు

బుధవారం జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు: 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15**

**- కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న బుధవారంనాడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత( బి ఎన్ ఎస్ ఎస్) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.

ఈ ఉత్తర్వులు 15-12-2025 సోమవారం సాయంత్రం 5:00 గంటల (17:00 ) నుండి తేదీ: 17-12-2025 బుధవారం రాత్రి 11:59 గంటల (23:59 ) వరకు అమలులో ఉంటాయి.

ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# వేములవాడలో మంచినీటి కటకట

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- త్వరలోనే నీటి సమస్యకు పరిష్కారం.. అధికారులు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడలో గత నెల రోజులుగా మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లాల ద్వారా మూడు రోజులకోసారి మంచినీటి సరఫరా కొనసాగడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ కు సంబంధించిన 2 బాహుబలి మోటార్లలలో ఒక మోటార్ చెడిపోవడంతో ఈ సమస్య తలెత్తిందని గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. బాహుబలి మోటర్ రిపేరు టెక్నీషియన్లు



తెలంగాణలో లేకపోవడంతో, వేరే రాష్ట్రంలో రిపేరు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే మోటార్ బిగించి ప్రజలకు త్రాగునీటి కష్టాలు దూరం చేస్తామన్నారు. ప్రస్తుతం నీటి సమస్య ఉన్న ప్రాంతంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ట్యాంకర్లను పంపించి వారికి నీటిని అందిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్ తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు మంచినీటిని అగ్రహారం నుండి నాంపల్లి ఓవర్ హెడ్ ట్యాంక్ లోకి పంపింగ్ చేస్తే, ఆ వచ్చిన నీటిని మున్సిపల్ పరిధిలోని వివిధ ట్యాంకుల్లోకి డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ కొనసాగుతుందని, దాంతో నల్లాల ద్వారా ప్రజలకు నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.

# కిసాన్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ పొర్లు దండల తో నిరసన.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15**

కరీంనగర్ మూడో డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని ఎన్నోమార్లు వినతిపత్రం ఇచ్చిన చలనం లేదు.కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది. తక్షణం రోడ్లు మురికి కాలువల సమస్యను పరిష్కరించాలి. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని సోమిడి వేణు ప్రసాద్ పొర్లు దండాలు పెట్టి



నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడంతో , వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే , బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు చాడ ఆనంద్ , కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచులను సన్మానించిన జాడి బాల్రెడ్డి



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15**

మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో కరీంనగర్ మండలం మొద్గుంపూర్ గ్రామ సర్పంచ్ గెలుపొందిన మాదాసు శ్రీనమ్మ ని రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి జాడి బాల రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ సన్మానించడం జరిగింది. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించినందుకు మొద్గుంపూర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారి అవకాశం వచ్చిన మాదాసు శ్రీనమ్మ మొద్గుంపూర్ గ్రామంలో అభివృద్ధిలో ముందుండాలని కోరుకుంటూ మున్ముందు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు ఉంటూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదరి నరేష్, బీజేవైఎం జిల్లా సభ్యులు ఉదారం విద్య సాగర్, అక్షయ్, జాడి వంశీ ,జాడి ఎల్లయ్య ,గొల్లె రాజు తదితరులు పాల్గొన్నారు

# ఓసిఎం-1 సిహెచ్పీలో రక్షణ పక్షోత్సవాలు

- అలరించిన లఘునాటిక
- సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు సన్మానం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 15:**

సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఈ అండ్ ఎం అడిషనల్ జీఎం జి.కృష్ణమూర్తి నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం సోమవారం ఆర్జీ-3 ఏరియా ఓసిఎం-1 సిహెచ్పీ ని సందర్శించింది. ఈ సందర్భంగా గనిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఓసిఎం-1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఓసిఎం-1 సిహెచ్పి అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ, గణనీయమైన స్థాయిలో డిస్పాచ్ చేస్తూ రికార్డ్సు సృష్టించిందన్నారు. రక్షణ కమిటీ బృంద కన్వీనర్



కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సిహెచ్పి కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని విభాగాలలో ఉత్తమ నైపుణ్యం కనపరుస్తున్నారని, ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. అనంతరం గని కార్మికులు రాధాకృష్ణ, రమేష్, రాజు, జగదీశ్, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన లఘు నాటిక 'మన రక్షణ-మన బాధ్యత' ఆహూతులను ఆకట్టుకోగా, మహిళా కార్మికురాళ్ళు సిపిఆర్ చేయవలసిన విధానాన్ని ప్రదర్శించారు. కాగా ఈ సిహెచ్పి లో విధులు నిర్వహిస్తూ త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న సింగరేణి కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను కళాకారులు, అధికారుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిహెచ్పి ఉన్నతాధికారి కాశీ విశ్వేశ్వర్ రావు, అధికారులు ఉదయ్ భాస్కర్, గని మేనేజర్ పాపయ్య, రక్షణాధికారి అజయ్ కుమార్, శ్రీనివాస్ తోపాటు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మురళీ కృష్ణ, డి.తిరుపతిరావు, జి.తిరుపతి, గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# గీసుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో - ధనుర్మాస ఉత్సవాలకు సిద్ధం



**పతి, భూపాలపల్లి ప్రతినిధి**

గీసుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలకు సిద్ధం

ఉమ్మడి వరంగల్ జిల్లా, పరకాలలోని గీసుకొండ మండలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రేపటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, ఈరోజు దేవాలయ శుద్ధి (తిరుమంజన) కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి మాట్లాడుతూ, నెల రోజుల పాటు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, కమిటీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్సులు ఆపాలని వినతి పత్రం ఇచ్చిన :పిల్లి సత్తయ్య

**కరపత్రం ప్రతినిధి మంథని డిసెంబర్ 15**

మంథని, డిసెంబర్ 15: మంథని పట్టణంలోని గోదావరిఖని వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యం బస్సులు ఆపాలని మంథని పట్టణానికి చెందిన పిల్లి సత్తయ్య ఆర్డీవోకు, ఆర్టీసీ డిపో మేనేజర్ కు, జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన కొడుకు పెల్లి సాయికిరణ్ అకాల మరణం చెందగా



ఆయన జ్ఞాపకార్థం సుమారు పది లక్షలతో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని బస్సులు ఇక్కడ ఆపకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం డిసెంబర్ 16 2025

# ప్రజల జీవనశైలి పై గణాంకాల సర్వే

**- కరీంనగర్ గణాంక శాఖ అధికారి సురేందర్**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
కేంద్ర గణాంక సర్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజల జీవనశైలి, ఆర్థిక అవసరాలు, ఉపాధి, పరిశ్రమల వంటి అనేక అంశాలపై శాస్త్రీయ పద్ధతిలో సమాచారం సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ శాంపిల్ సర్వే నిర్వహిస్తోంది. అందులో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా గణాంక బృందం వేములవాడ పట్టణంలో సర్వే నిర్వహించింది. వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితి, పనితీరు, అసంఘటిత సేవా రంగం, భవన నిర్మాణాలపై ఆదాయ, వ్యయాలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ గణాంక శాఖ అధికారి సురేందర్ మాట్లాడుతూ ఈ సర్వే జాతీయ విధి విధానాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సర్వేలో ఆయన వెంట వేములవాడ మున్సిపల్ ఆర్పి మహేశ్వరి ఉన్నారు.

# జనరల్ ప్రావిడెంట్ ఫండ్(జి.పి.ఎఫ్) పై వడ్డీని వెంటనే ప్రకటించాలి

**- ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్**



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15**
ఉద్యోగ,ఉపాధ్యాయుల నుండి మినహాయించిన సాధారణ భవిష్యనిధి(జి పి ఎఫ్)పై సాధారణ వడ్డీ రేటును వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు)రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ , జిల్లా అధ్యక్షులు పి.తిరుపతి రావు , ప్రధాన కార్యదర్శి కె.శ్యామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది .సాన కిషన్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే వడ్డీ రేట్ ప్రకటించడం వల్ల2023 తరువాత జిపిఎఫ్ స్లిప్పులు జనరేట్ కాకపోవడం వల్లఉద్యోగి భవన నిర్మాణం, పెళ్ళిళ్ళు,పిల్లల చదువులు పార్ట్ ఫైనల్ బిల్లులు క్లెయిమ్ చేయలేక పోతున్నారని,లోన్ కూడా తీసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్డ్ అయిన వారి యొక్క ఫైనల్ పెమెంట్స్ పూర్తిగా ఆగిపోవడం వల్ల వారు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వివరించారు.ఉద్యోగి జీతభత్యాల నుండి మినహాయించుకుంటున్న సొమ్ముపై ఉద్యోగికి ఎలాంటి హక్కు స్వేచ్ఛ లేకుండా పోవడం అత్యంత దారుణం అన్నారు. 2023-24,2024-25 సంవత్సరాలకు గాను వడ్డీ రేట్లను వెంటనే ప్రకటించాలని,జిపిఎఫ్ స్లిప్పులు వెంటనే అప్డేట్ చేయాలని,పెండింగులో ఉన్న జిపిఎఫ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# మురళి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం చింతల్ టానా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తూ, ప్రచారం నిర్వహిస్తుండగా గుండె పోటుకు గురై మరణించిన బీఆర్ఎస్ అభ్యర్థి చర్ల మురళి కుటుంబాన్ని సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మురళి గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని, మరణించిన ప్రజల గుండెల్లో విలువైన స్థానాన్ని సంపాదించుకున్నాడని, మరణించిన వ్యక్తికి ఓటు వేసి ఆయనను ప్రజలు గెలిపించడం ఆయన పనితనానికి నిదర్శమని అన్నారు. మురళి కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటూ, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్ తదితరులున్నారు.

# ఆరెంద ఉపసర్పంచ్‌గా కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి మంథని డిసెంబర్ 15**
మంథని : పెద్దపల్లి జిల్లా, మంథని మండలం, ఆరెంద గ్రామపంచాయతీలో జరిగిన తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కీలక విజయం లభించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఉపసర్పంచ్‌గా కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా సేవలందిస్తున్న కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ గ్రామస్థుల నమ్మకాన్ని సంపాదించుకున్న ఆయనకు



ఈ విజయం దక్కడం విశేషంగా నిలిచింది. గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఉపసర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని సర్పంచ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎన్నికతో ఆరెంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# వెల్దుర్తిలో కోతుల బాధను తీర్చిన కాబోయే సర్పంచ్ ఆదర్శ్

**- గ్రామ ప్రజల సహకారంతో వెల్దుర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడానికి తాను గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపిన**
**-బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 15**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని కోతులతో వెల్దుర్తి మండల కేంద్ర గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న టువంటి సమస్యను తీర్చిన బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్ వెల్దుర్తి మండల కేంద్రంలోని కోతుల బెడదతో వెల్దుర్తి గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని పలువురు తెలియజేశారు ఎన్నో దినపత్రికల కథనాలు వచ్చినా కూడా ఎటువంటి అధికారులు కనాయకులు ఎవరు కూడా స్పందించని సందర్భంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే వెల్దుర్తి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే విధంగానే ఉంటానని తాను నామినేషన్ వేయకముందే వెల్దుర్తిలోని అతి ముఖ్యమైనటువంటి కోతుల బెడద సంవత్సరం తెరిచిన బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్ తీర్చాలని పలువురు ఆయనను శాలువలతో సన్మానించారు ఈ సందర్భంగా వారు






మాట్లాడుతూ ఈనెల అది కూడా తేదీన సర్పంచ్ ఎన్నికలలో వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఓటర్లు తనకు ఓటు వేసి గెలిపిస్తే వెల్దుర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తానని ఆయన తెలియజేశారు రానున్న రోజులను రాజకీయం ఎలా ఉంటుందో తెలియని పరిస్థితులు ప్రస్తుత రాజకీయం ఏర్పడిందని అటువంటి రాజకీయమైన నేను వెల్దుర్తి గ్రామ పంచాయతీని అభివృద్ధి దిశలోనే అభివృద్ధి చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులోని ఉండి బిజెపి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన తనని గెలిపిస్తే వెల్దుర్తి గ్రామ పంచాయతీని ఎటువంటి సమస్యలు అయినా తాను అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను తీర్చగలనని తెలియజేశారు వెల్దుర్తి గ్రామ పంచాయతీలో రహదారులు మురికి కాలువలను వెల్దుర్తి గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి సమస్యలను లేకుండా తాను ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి ఎటువంటి సమస్య అయినా తీర్చగలరని తెలియజేశారు ఈనెల పది గొడవ తేదీన సర్పంచ్ ఎన్నికలలో తన కు గుర్తు వచ్చినటువంటి బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలి అని వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఓటర్లను వేడుకుంటున్నానని వెల్దుర్తి గ్రామంలో అతి పెద్ద సమస్య కోతుల బెడద తీర్చడంతో తనని సన్మానించిన అందరికీ పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆ కృతజ్ఞతతోనే తనకు ఓటు వేసి గెలిపిస్తే వెల్దుర్తి గ్రామాన్ని మరింత ఈ ఆదర్శ్ అనే వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి ఒక్క గ్రామం ఆదర్శంగా తీసుకున్న విధంగానే తీర్చిదిద్దే ప్రయత్నం చేయడానికి వెల్దుర్తి గ్రామ ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని వెల్దుర్తి గ్రామ ఓటర్లను వేడుకుంటున్నానని తెలియజేశారు

# ఆరెగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌అభ్యర్థిగా చాకలి శైలజ కుమార్

**- ఘన విజయం సాధించడం ఖాయం అని ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 15**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా చాకలి శైలజ కుమార్ గెలుస్తున్నారని వారి గెలుపు కోసం ఆరెగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నాయకులు వారి గెలుపు కోసం ఎంతో కృషి చేస్తున్నామని గత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల సలహాలతో ఆయన గెలుపు ఖాయమని ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో స్వాగతిస్తున్నారని స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొంది గ్రామాల అభివృద్ధి కోసం వారు ఎంతో కృషి చేస్తారని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల అనంతరం సర్పంచ్ ఎన్నికలను నిర్వహించినటువంటి సందర్భంలో ప్రథమ ద్వితీయ దశలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం వంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధికంగా సర్పంచ్






అభ్యర్థులను గెలిపించుకోవడం జరిగిందని మూడవ దశలలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని ప్రయత్నంలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో తమ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసుకునే విధంగానే కాంగ్రెస్ పార్టీ తరఫునుండి నిలబడినటువంటి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు తెలియజేశారు అదే కోవలో మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడినటువంటి చాకలి శైలజ కుమార్ను గెలిపించుకుంటామని ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఈనెల 17వ తేదీన జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎన్నికలలో అత్యధిక కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో గత ప్రభుత్వ పరిపాలన చేసిన వారికి చెంపపెట్టుగా వారికి సమాధానం చెప్పే విధంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలియజేశారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా చాకలి శైలజ కుమారును గెలిపించుకుంటామని అరె గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యమే ఏలుతుందని ప్రతిపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నంలోనే ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా అవుతుందని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు దోషం చెప్పారు 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది తప్ప అభివృద్ధి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేయడం సమావేశం కాదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడుతున్నారు

# మంథని కి వచ్చిన పీఠాధిపతుల బృందం

**- గోదావరి పరిక్రమణ యాత్ర**
**- నాసిక్ నుండి మంథని చేరుకున్న పీఠాధిపతుల బృందం**

**కరపత్రం ప్రతినిధి మంథని డిసెంబర్ 15**
జైశ్రీరామ్ లోక కళ్యాణ అర్థం గోదావరి పరిక్రమ యాత్ర శ్రీ రాజేంద్ర దాస్ మహారాజ్ బృందావన్ మాలూక్ పీఠాధిపతి గారిఆధ్వర్యంలో 500 మంది పీఠాధిపతులతో నాసిక్ నుండి బయలుదేరి మన ప్రాంతంలోమంచిర్యాల బీజాపూర్ చత్తీస్గడ్ మీదుగా భద్రాచలం కొవ్వూరు మీదుగా కాలేశ్వరం లో నిన్న రాత్రి బస చేసి ఈరోజు త్రివేణి సంగమంలో స్నానాధి కార్యక్రమాలు ముగించుకుని కాలేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మంథని మీదుగా ధర్మపురి వెళ్లే వారి యాత్రలో భాగంగా ఈరోజు మంథనిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వారిని సవినయంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా అయోధ్య వారణాసి



తదితరపీఠాధిపతు లందరూ కూడా ఇక్కడ పాదం మోపడంజరిగింది వాళ్లందరికీ కూడా పండ్లు అందించడం జరిగింది వారి ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువు లందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మంథని ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్ మరియు బోట్ల ఆంజనేయులు మరియు ప్రధాన కార్యదర్శి బత్తుల



సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కెక్కెర్ల అనిల్ ప్రచారక్ తూర్పాటి రాము,.సత్సంగ ప్రముక .రాజమౌళి గౌడ్ కొమురవెల్లి హరీష్.గుండా శ్రీనివాస్.బొడ్డు వెంకటేష్ నూక శ్రీనివాస్ మాచిడి శ్రీధర్ కజ్జం శ్యామ్, కొమురవెల్లి సత్యనారాయణ బొడ్డు సంపత్ విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాతృశక్తి ప్రముఖ్ రావికంటి రేణుక హిందూ సంఘాల నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ దీపాల కాంతులతో జిగేల్ మంటున్న ఆలయాలు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. జాతర ప్రారంభం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ నగేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో





కళకళలాడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడి చెరువు పార్కింగ్ ప్లేస్‌లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత దర్శనం, రూ.200 కోడె టికెట్, స్పెషల్ దర్శనం క్యూలైన్లకు రంగులు వేయడంతో పాటు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.వీఐపీ రోడ్‌తో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. వేములవాడకు తరలివచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.